క్లుప్తంగా

విద్యార్థులకు కంచాలు

మామిడికుదురు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989–90వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు 200 కంచాలు అందించారు. మధ్యాహ్నం భోజన పథకంలో భోజనం చేసేందుకు అవసరమైన కంచాలను విద్యార్థులకు అందించారు. పాఠశాల ప్రదానోపాధ్యాయిని సీహెచ్ నిరంజని చేతుల మీదుగా వాటిని అందజేశారు. పూర్వ విద్యార్థులు అల్లూరు సత్యకిశోర్‌వర్మ, కామిశెట్టి సుబ్రహ్మణ్యం, నయినాల సత్యదుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానసకు సీఏ పట్టా



పట్టా అందుకున్న మానస

ఆత్రేయపురం: గ్రామానికి చెందిన ఇందుకూరి మానస సీఏ పూర్తి చేసి హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో పట్టా అందుకుంది. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలిగా త్రివేణి

పి.గన్నవరం: మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షురాలిగా యర్రంశెట్టివారిపాలెం సర్పంచ్ యర్రంశెట్టి త్రివేణి ఎన్నికయ్యారు. సోమవారం పి.గన్నవరంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమాఖ్య ఉపాధ్యక్షులుగా పోతవరం సర్పంచ్ వడలి కొండయ్య, కె.ముంజవరం సర్పంచ్ కుంపట్ల నాగలక్ష్మి, కార్యదర్శిగా నాగుల్లంక సర్పంచ్ యల్లమెల్లి కృష్ణవేణి ఎన్నికయ్యారు. సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దుశ్శాలువాలతో సత్కరించారు. నూతన కార్యవర్గాన్ని సర్పంచ్‌లు కొంబత్తుల ఏసుబాబు, శృంగవరపు లక్ష్మణరావు, బండి మహాలక్ష్మి, గుడాల రామారావు, బొండాడ నాగమణి, ప్రత్తిపాటి ఉమామహేశ్వరి, పసలపూడి రామకృష్ణ, నూకపెయ్యి ప్రసన్నకుమార్ తదితరులు అభినందించారు.

అతిసార వ్యాధిని నియంత్రిద్దాం

ఆలమూరు: డయేరియా (అతిసార) వ్యాధిని పూర్తిగా నియంత్రించి, చిన్నారుల ఆరోగ్యాన్ని పరిరక్షిద్దామని చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పి..భవానీశంకర్, డి.సువర్చలాదేవి, డి.మల్లికార్జున్, డి.సాయికిషోర్ అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం అతిసార నియంత్రణపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యారోగ్య సిబ్బంది అతిసార నియంత్రణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. పెనికేరులో సర్పంచ్ చిన్నావతి ఆధ్వర్యంలో డయేరియా నియంత్రణ అవగాహన కల్పించారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చే శారు. సీహెచ్ఓ పి.రాధాకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ ఏవీవీ రాజా, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.ఉమ, ఎంఎల్‌హెచ్‌పీ వి.సువర్చల, ఏఎన్ఎం పి.కృష్ణవేణి, ఎస్.రాణి ప్రియదర్శినిపాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మలికిపురం:తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సోమవారం రాజోలు ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. మలికిపురంలో సోమవారం ఎమ్మెల్యే దేవా వర ప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రాజోలు నియోజకవర్గ అన్నీ విభాగాల సమగ్ర శిక్షా ఉద్యోగులు(ఆర్ట్ – క్రాఫ్ట్ పీఈటీ పార్ట్ టైం టీచర్లు, సీఆర్ఎంటీలు, ఐఆర్‌పీలు, మెసెంజర్స్) పాల్గొని తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సుమారు 25 వేల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో 18ఏళ్ల నుంచి పనిచేస్తున్నారని, జీతాలు సక్రమంగా అందడంలేదని, మే, జూన్ వేతనాలు ఇంకా అందలేదని తెలిపారు. డిసెంబరు 2023 చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలం జీతాలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజేంద్ర ప్రసాద్,భైరవ మూర్తి,గౌరీ పార్వతీ, పుష్పలత,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చర్చి తొలగించాలంటూ ఆందోళన

కాజులూరు: గ్రామ శివారు అగ్నికుల క్షత్రియులపేటలో గృహవాసాల మధ్య నిర్మించిన చర్చిని తొలగించాలంటూ స్థానికులు సోమవారం ఆందోళన చేపట్టారు. గ్రామానికి చెందిన అరదాడి కాటబాబు గ్రామ పంచాయతీ నుంచి గృహనిర్మాణానికి పర్మిషన్లు తీసుకుని ఆపై చర్చిగా మార్చి ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేశారు. కానీ ఎవ్వరూ పట్టించుకోవడంతో హిందూధర్మ పరిరక్షణ సమితి సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న గొల్లపాలెం పోలీస్‌స్టేషన్ ఎస్సై ఎం.తులసీరామ్, మండల తహసీల్దారు ఏ శాంతిలక్ష్మి, ఎంపీడీఓ నాగేశ్వరశర్మ సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన కారులను శాంతిపజేశారు. మూడురోజులలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

ఆలమూరు: శాంతి భద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యాకలాపాలను నిరోధించేందుకు మండలంలోని వివిధ కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆలమూరు ఎస్సై ఎల్.శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఇప్పటికే కొత్తూరు సెంటర్ నుంచి చింతలూరు వరకూ మూడు కెమెరాలు ఏర్పాటు చేశారు. జొన్నాడలోని అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద సోమవారం మరో కెమెరాను ఏర్పాటు చేశారు.



మలికిపురంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు



కొత్తపేటలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న అముడ చైర్మన్ డేవిడ్‌రాజు ఎంపీపీ గంగాధరరావు, జెడ్పీటీసీ రమాదేవి



ఆత్రేయపురంలో వైఎస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



రావులపాలెం జాతీయ రహదారి సెంటరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జగ్గిరెడ్డి తదితరులు



రాజోలులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జన హృదయ నేత వైఎస్సార్

- అమలాపురం అర్బన్ డెలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు
- వాడవాడలా మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి
- ఆయన విగ్రహాల వద్ద ఘన నివాళులు

కొత్తపేట: దేశ చరిత్రలోనే జన హృదయ నేతగా నిలిచిన ఏకైక నాయకుడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని అమలాపురం అర్బన్ డెలప్‌మెంట్ అథారిటీ (అముడా) చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు అన్నారు. వైఎస్సార్ 75వ జయంతిని సోమవారం వాడవాడలా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు ఆధ్వర్యంలో అముడా చైర్మన్ డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, సర్పంచ్ రెడ్డి చంటి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ముసునూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పేపకాయల బ్రహ్మానందం, బొక్కా నాగరాణి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సాకా జానకిరామరాజు, గ్రామ పార్టీ శాఖ అధ్యక్షుడు సలాది బ్రహ్మాజీ, జీబీహెచ్ పీఎంసీ చైర్మన్ బీర శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పితాని రాంబాబు, మండల బీసీ విభాగం సభ్యుడు రాయుడు కృష్ణ, పంచాయతీ సభ్యుడు బొక్కా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురంలో..

ఆత్రేయపురం: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, పార్టీ జిల్లా ఎస్‌సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీ బోణం సాయిబాబు, మాజీ డీసీసీబీ డైరెక్టర చిలువూరి రామకృష్ణంరాజు, మాజీ వాడపల్లి దేవస్థానం చైర్మన్లు పచ్చమట్ల రాజగోపాలరాజు, చేకూరి కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు, అభిమానులు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు వైఎస్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. పేరవరం, ర్యాలి, నార్కెడ్‌మిల్లి, మెర్లపాలెం గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. వైఎస్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రజల కోసమే వైఎస్సార్ జీవితం అంకితం : ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు

మలికిపురం: రాష్ట్ర ప్రజల కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని, ఆయన అనుసరించిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని రాజోలు మాజీ ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రధాన కూడలిలో పార్టీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచారు. రైతులకు కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు. చింతలమోరి బీచ్‌నగర్‌లో వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు మంగెన సింహాద్రి, సర్పంచ్ గెద్దం రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ కొప్పిశెట్టి సీతామహాలక్ష్మి, ముప్పర్తి త్రిమూర్తులు, కోళ్ళ వేణు ప్రసాద్, యేడిద శ్రీదేవి,రొక్కాల వెంకట్, కొల్లాబత్తుల ఆశోక్ కుమార్, కాదంబరి చంటి, వెళ్ళా చక్రి, వలవల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లిలో..

సఖినేటిపల్లి: మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సఖినేటిపల్లి కృపాపేటలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ వీరా మల్లిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లి ప్రేమానందం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ రాపాక దీవెనకుమారి, పరిషత్ కో ఆప్షన్ మెంబర్ బళ్ల నోబుల్ ప్రభాకర్, కృపాపేట సంఘ అధ్యక్షుడు నల్లి లివింగ్‌స్టన్, నాయకులు రుద్రరాజు రంగరాజు, ఆర్.రామరాజు, జిల్లెళ్ల సునీల్, ఎం.బాబి, నల్లి స్టాలిన్ పాల్గొన్నారు. కేశవదాసుపాలెం కాలువమొగ సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి గ్రామ శాఖ అధ్యక్షుడు యెనుముల చిట్టిబాబు, నాయకులు కొల్లాబత్తుల చిట్టిబాబు, దొంగ నాగ సత్యనారాయణ, గన్నాబత్తుల సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉయ్యూరువారి మెరక నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ ఓగూరి రత్నకుమారి, ఎంపీటీసీ రాపాక దీవెన కుమారి కేక్ కట్ చేశారు. అంతర్వేదిపాలెంలో రాయల్ యూత్ ఆధ్వర్యంలో వేడుకల నిర్వహించారు.

నిరుపేదలకు గుర్తొచ్చేది వైఎస్సార్

అంబాజీపేట: ఏ కష్టం వచ్చినా నిరుపేదలకు ముందుగా గుర్తొచ్చేది దివంగత వైఎస్‌రాజశేఖరరెడ్డి అని ఉమ్మడి గోదావరి జిల్లాల జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. అంబాజీపేటలో వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, పార్టీ జిల్లా ప్రచార విభాగ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, కుసుమ శ్రీనివాస్, కొర్లపాటి కోటబాబు, పి.కె.రావు, మట్టపర్తి హరి తదితరులు పాల్గొన్నారు. మొసలపల్లి, పుల్లేటికుర్రు, కె.పెదపూడి, ముక్కామల, వక్కలంక, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు.

రాజశేఖరరెడ్డి అందరివాడు

అయినవిల్లి: వైఎస్సార్‌సీపీ అయినవిల్లి మండల శాఖ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. ముక్తేశ్వరం సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి జెడ్పీచైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, వైఎస్ ఎంపీపీ బయ్యా చినబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు మట్టపర్తి వెంకటరమణ(పండు), కనుమూరి సత్యనారాయణరాజు, అంకం వీర్రాజు, చెట్ల రామారావు, మిండగుదిటి రాంబాబు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అయినవిల్లి మండలం ముక్తేశ్వరం సెంటర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేస్తున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు

ఆలమూరులో..

ఆలమూరు: అపర భగీరధుడు, సంక్షేమ ప్రధాత, దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఘనంగా జరిగాయి. కొత్తపేట మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిర్ల జగ్గిరెడ్డి పిలుపు మేరకు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులను ఈవేడుకలను నిర్వహించారు. చొప్పెల్లలోల ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి, రాష్ట్ర యూత్ నేత దియ్యన పెదకాపు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రమైన ఆలమూరులో గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు, సర్పంచ్ నేలపూడి లావణ్య, వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గా భవానీ, ఎంపీటీసీ వున్నమట్ల విజయకుమారి, ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు, స్థానిక బస్టాండు సెంటర్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలు సామాజిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. జొన్నాడ, పెదపళ్ల, చింతలూరు, నర్శిపూడి, మండలంలోని వివిధ గ్రామాల్లోని గ్రామ సచివాలయాల ఆవరణలో వైఎస్ జయంతి నిర్వహించారు. పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ నేతలు, ప్రజా ప్రతినిధులురైతు దినోత్సవాన్ని నిర్వహించారు. మోటుపల్లి వెంకన్న, గుణ్ణం రాంబాబు, తొట కొండయ్య, పెంటపాటి వెంకట్రావు, కోలా నానీ, నాయుడు ప్రసాద్, ఉండమట్ల బూరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రాజశేఖరరెడ్డి

పి.గన్నవరం: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను స్థానిక అక్విడెక్టు పార్కులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి విప్పర్తి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విప్పర్తి మాట్లాడారు. పార్టీ రాష్ట్ర నాయకులు అడ్డగళ్ల వెంకట సాయిరామ్, దొమ్మేటి వెంకట శివరామన్, యన్నాబత్తుల ఆనంద్, పితాని నర్శింహరావు, మండల ప్రధాన కార్యదర్శులు సాధనాల రమేష్, దొమ్మేటి దుర్గారావు, సర్పంచ్‌లు వడలి కొండయ్య, కొంబత్తుల ఏసుబాబు, నాయకులు పాల్గొన్నారు.

రాజశేఖరరెడ్డి కృషితోనే పోలవరం ప్రాజెక్టు సాకారం

మామిడికుదురు: వైఎస్సార్ కృషితోనే పోలవరం ప్రాజెక్టు సాకారమైందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పేర్కొన్నారు. మండలంలోని నగరం, మామిడికుదురు, పాశర్లపూడి, అప్పనపల్లి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యేలు పాముల రాజేశ్వరీదేవి, కొండేటి చిట్టిబాబు, పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్‌లు కట్ చేశారు. నగరంలో మాజీ సర్పంచ్ నీతిపూడి గణేష్‌బాబు సమకూర్చిన దుప్పట్లను, అప్పనపల్లిలో సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి సమకూర్చిన దుప్పట్లను, మాజీ సర్పంచ్ పిచ్చుక చిన్న సమకూర్చిన చీరలను మాజీ ఎమ్మెల్యేలు పాముల రాజేశ్వరీదేవి, కొండేటి చిట్టిబాబు పేదలకు అందజేశారు. కంకిపాటి ఆదిలక్ష్మి, సూర్యారావు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. పాశర్లపూడి, పాశర్లపూడిలంక, తదితర గ్రామాల్లో రాజశేఖరరెడ్డి జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము, బొలిశెట్టి భగవాన్, కటకంశెట్టి ఆదిత్య, జెడ్పీటీసీలు మట్టా శైలజ, కొరెడ్డి అంజిబాబు, కుసుమ శ్రీధర్, నెల్లి దుర్గాప్రసాద్, తోరం భాస్కర్, నయనాల రామకృష్ణ, ఎండీవై షరీఫ్, నయనాల సత్యమూర్తి, అల్లు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంక్షేమ పథకాలే దిక్సూచి : మాజీ మంత్రి గొల్లపల్లి

రాజోలు: మండలంలోని రాజోలు, తాటిపాక, పొదలాడ, శివకోడు, వేగివారిపాలెం, కడలి, ములికిపల్లి, చింతలపల్లి గ్రామాల్లో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొదలాడ సెంటరులో పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు కట్ చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజోలు మార్కెట్ సెంటరులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్‌ను కట్ చేశారు. రాజోలు ఏరియా ఆస్పత్రిలో రోగులకు గొల్లపల్లి పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మట్టా శైలజ, సర్పంచ్ రేవు జ్యోతి, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తెన్నేటి కిషోర్, నాయకులు దార్ల పెదబాబు, మట్టా ఏడుకొండలు, కటకంశెట్టి ఆదిత్య, కూపపరెడ్డి రాంబాబు, మట్టా ఏడుకొండలు, అడబాల జానకీరామ్ పాల్గొన్నారు.

వాడవాడలా రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు

రావులపాలెం: మండలంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని గోపాలపురం సెంటర్, రావులపాలెం సెంటర్‌లోని వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు పార్టీ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిర్ల జగ్గిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెదిరేశ్వరంలో రుద్రరాజు రమేష్‌రాజు, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు బొక్కా వెంకటలక్ష్మి, రామిరెడ్డి తదితరులు ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు సాకా ప్రసన్నకుమార్, బొక్కా వెంకటలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కర్రి వీర్రెడ్డి, మల్లిడి రామిరెడ్డి, సర్పంచులు దొమ్మేటి అర్జునరావు, సబ్బితి మోహనరావు, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, పాల్గొన్నారు.



నగరంలో దుప్పట్లు అందజేస్తున్న మాజీ మంత్రి గొల్లపల్లి, మాజీ ఎమ్మెల్యేలు రాజేశ్వరీదేవి, చిట్టిబాబు



పి.గన్నవరంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి



రాజోలు ప్రభుత్వాస్పత్రిలో రోగికి బ్రెడ్ అందిస్తున్న మాజీ మంత్రి గొల్లపల్లి



అంబాజీపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్‌ను అభిమానులకు పెడుతున్న జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు



సఖినేటిపల్లి కృపాపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

రాజకీయాలలో గెలుపోటములు సహజం

- మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం: రాజకీయాలలో గెలుపోటములు సహజమని గెలిచినప్పుడు విర్రవీగడం, ఓడిపోయినప్పుడు కుంగిపోవడం అలవాటు లేదని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొత్తపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం రావులపాలెంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ కొత్తపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల విస్తృత స్థాయి సమావేశం ఎంకేఆర్ కన్వెన్షన్ హాలులో జరిగింది. ఈ సమావేశంలో చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు ప్రజలను తప్పుదోవ పట్టించి విజయం సాధించారన్నారు. రాష్ట్రంలో రౌడీ పాలన సాగుతోందన్నారు. ప్రజలు అధికారం ఇచ్చింది పాలించడానికి అని, కక్ష సాధింపులకు కాదని, వైఎస్సార్ సీపీ కార్యకర్తల జోలికి గాని వస్తే సహించేది లేదని హెచ్చరించారు. సభకు ముందుగా ఇటీవల మరణించిన వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కో కన్వీనర్ దండు సాయి ఆకాష్ వర్మకు నివాళి అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, కొత్తపేట ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యులు శ్రీనివాసరావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

కొబ్బరి ఆధారిత కుటీర పరిశ్రలు ఏర్పాటు చేయాలి

అంబాజీపేట: దేశంలో కేరళ తర్వాత కొబ్బరి సాగు కోనసీమలోనే ఎక్కువగా సాగవుతోందని, కొబ్బరి ఆధారిత కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ గణపతి వీరరాఘవులు, సీఈఓ అడ్డాల గోపాలకృష్ణ, ముత్యాల జమ్మీలు అన్నారు. అంబాజీపేట మార్కెట్ యార్డులో సోమవారం నాఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు వచ్చిన అమలాపురం ఎంపీ జి.హరీష్‌మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణలకు కృషివల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న కొబ్బరి రైతులను ఆదుకునేందుకు వర్జిన్ కోకోనట్ ఆయిల్, కోకోనట్ వెనిగర్, పౌడర్, చిప్స్ తదితర ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఎంపీ, ఎమ్మెల్యేలను కోరింది. కార్యక్రమంలో ఉప్పుగంటి భాస్కరరావు, దాసరి వీరవెంకట సత్యనారాయణ, నాగాబత్తుల సుబ్బారావు, కొర్లపాటి కోటబాబు, దొమ్మేటి సత్యమోహన్, మిద్దెల శ్రీను, శ్యామ్ పాల్గొన్నారు.



అంబాజీపేటలో ఎంపీ, ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ప్రొడ్యూసర్స్ కంపెనీ ప్రతినిధులు

శిల్పి వుడయార్‌కు విశిష్ట ప్రతిభా పురస్కారం

కొత్తపేట: ప్రముఖ అంతర్జాతీయ శిల్పి డాక్టర్ డి.రాజ్ కుమార్ వుడయార్‌కు శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారు విశిష్ట ప్రతిభా పురస్కారం అందజేశారు. శాలివాహన సంఘ పితామహుడు వరకవి సిద్దప్ప జయంతి సందర్భంగా హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం పబ్లిక్ గార్డెన్స్ ఎన్‌టీఆర్ ఆడిటోరియంలో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన ప్రముఖులను విశిష్ట ప్రతిభా పురస్కారంతో సత్కరించారు. శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ శిల్పిగా ఖ్యాతి ఘడించిన కొత్తపేటకు చెందిన డాక్టర్ రాజ్‌కుమార్ వుడయార్‌ను జాతీయ ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్‌ను కళాసాహితి అధ్యక్ష, కార్యదర్శులు పెన్మెత్స హరిహరదేవరాజు, జి.సుబ్బారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నంబూరి రెడ్డియ్య, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు తోట వెంకటేశ్వరరావు, నటరాజ కళాసమితి అధ్యక్షుడు నల్లా సత్యనారాయణ మూర్తి, కళాస్రవంతి సంగీత, వాయిద్య, నృత్య కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొమారిపాటి ఏసు వెంకటప్రసాద్ తదితరులు అభినందించారు.



హైదరాబాద్‌లో శిల్పి రాజ్‌కుమార్‌ను సత్కరిస్తున్న ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు

కలెక్టర్‌ను కలిసిన పాస్టర్ ఫెలోషిప్ నాయకులు

అయినవిల్లి: జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా నాయకులు సోమవారం కలెక్టర్ రావిలాల మహేష్‌కుమార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు రెవరెండ్ కార్ల్ డేవిడ్ కొమనాపల్లి, జిల్లా సెక్రెటరీ పాస్టర్ ఎం. యెహోషువ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశా రు. వీరితో జిల్లా ట్రెజరర్ రెవరెండ్ ఇమ్మానుయేల్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాంసన్, అమలాపురం యు.పి.ఎఫ్ ట్రెజరర్ రెవరెండ్ జోసఫ్ జాయింట్ సెక్రటరీ కృపావరం, గౌరవ అధ్యక్షుడు జాన్, జాషువాకొ మనాపల్లి, అడ్వైజర్ ఎం.నానిబాబు, పి.గన్నవరం జోన్ యు.పి.ఎఫ్ సెక్రటరీ.అబ్రహం , ముమ్మిడివరం జోన్ ట్రెజరర్ జోసఫ్ ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే గిడ్డి

పి.గన్నవరం: నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి సహకరించాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కలెక్టర్ మహేష్‌కుమార్‌ను కోరారు. సోమవారం ఆయన అమలాపురంలో కలెక్టర్‌ను మర్యాదపూరకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి కలెక్టర్‌ను అభినందించారు. ఎమ్మెల్యే గిడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలను, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను కలెక్టర్‌కు వివరించారు.



అమలాపురంలో కలెక్టర్ మహేష్‌కుమార్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి

రేపు మండల సమావేశం

అయినవిల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ టి.సూర్యనారాణమూర్తి సోమవారం ఓ ప్రకటనలలో తెలిపారు. ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అందరూ అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు



కొత్తపేటలో అర్జీలు స్వీకరిస్తున్న ఆర్‌డీఓ సత్యనారాయణ

కొత్తపేట: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) దృష్టికి వచ్చిన అర్జీలను పరిశీలించి తక్షణమే ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్డీఓ జీవీవీ సత్యనారాయణ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి సూచించారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌డీఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. వాటిని త్వరలోనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. తహసీల్దార్ జీ ఎలీషా, ఎంపీడీఓ కే వాణి, ఎంఈఓ మట్టపర్తి హరిప్రసాద్, సీడీపీఓ పీ శారద, ఏఓ జీ పద్మలత, తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు అర్జీలు

అయినవిల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు రెండు అర్జీలు వచ్చాయని తహసీల్దార్ ప్రమద్వర తెలిపారు.